# ★ ఆ రాత్రి ★

మూలం :
రవీంద్రులు

"సూత"

నేనూ సురబాలా కలిసి చిన్నప్పుడు ఆ ఆడపిల్లల బడిలోనే చదువుకున్నాం. గుజ్జనగూళ్లూ అన్నాలాటలూ ఎన్నెన్నో ఆడుకున్నాం. నేను వాళ్లింటికి వెళ్లినప్పుడల్లా వాళ్ళమ్మ మా ఇద్దర్నీ దగ్గరకుతీసి – గోముగా నిమురుతూ 'చిలకా గోరింకల్లా ఎంత ముద్దొస్తున్నారర్రా' అంటూ పొంగిపోయేది.

నేను చిన్నవాణ్ణే అయినా ఆమెగారి మాటలన్నీ నాకు అర్థమవుతూనే ఉండేవి. ఈ ప్రపంచంలో సురబాలమీద ఎవరికీలేని అధికారం నా కొక్కడికే ఉన్నదన్న భావం నా మనసులో పాతుకుపోయింది. ఈ అధికార గర్వంతోనే నేను తరచు సురబాలని కొట్టేవాణ్ణి తిట్టేవాణ్ణి – నానా హింసలూ పెట్టేవాణ్ణి. ఇంతచేసినా సురబాల కిమ్మనకుండా అనుభవించేదేగాని ఏనాడూ వాళ్ళమ్మతో చెప్పాలనేది కాదు. నాకోసమే వెంపర్లాడిపోయేది.

ఊళ్లో అందరూ సురబాల అందచందాల్ని పొగిడేవాళ్లే – కాని నావంటి మోరటువాడి కళ్ళకు అదేమంత చెప్పుకోతగ్గ 'అందం' కాదనిపించేది. నా కష్టసుఖాలు పంచుకోటానికే సురబాల ఆ యింట పుట్టిందనుకొనేవాడిని. ఆ భావమే నా నిర్లక్ష్యానికి మూలకారణమైంది.

మా నాన్న ఒక జమీందారీ కుటుంబానికి నిర్వాహకుడుగా ఉండేవారు. ఏదో నేను కాస్త రాతా కోతా నేర్చుకున్న తర్వాత ఆ సంస్థానంలోనే శిస్తు వసూళ్లు చేయటానికి నన్ను నియమిద్దామని ఆయన అనుకుంటూ ఉండేవారు. ఆ ఉద్యోగమంటేనే నాకు అసహ్యం. మా ఊళ్లో నీలరత్నం చిన్నప్పుడే కలకత్తాకు పారిపోయి అక్కడ ఇంగ్లీషు చదువుకుని చివరికి జిల్లామేజిస్ట్రేటు కోర్టులో నాజరు ఉద్యోగంలో కుదురుకున్నాడు. నా ఆదర్శం కూడా అదే. నాజరు కాకపోయినా కనీసం కోర్టులో 'హెడ్‌గుమాస్తా' గానైనా ఉద్యోగం సంపాదించాలని నేను గట్టిగా గుట్టుగా నిశ్చయించుకున్నాను.

నా చిన్నప్పుడు మా ఇంటికి కోర్టుకి సంబంధించిన అధికారులు వస్తుండేవారు. వాళ్లందర్నీ మా నాన్న ఎంతో గౌరవించేవారు. ఇదంతా నేను కళ్లారా చూస్తుండేవాణ్ణి. ఆ అధికారులకు పళ్ళూ ఫలాలూ, కూరలూ నారలూ – డబ్బూ దస్కం ఇచ్చి సత్కరించేవారు. అందుకే నాకూ అలాంటి ఉద్యోగమే కావాలనిపించేది. కోర్టు ఉద్యోగస్థులంటే నాకెంతో గౌరవం. ఈ ఉద్యోగస్థులు ప్రజలు ఆరాధించే దేవకోటికి చెందినవాళ్లు. ఆ మాటకొస్తే దేవుళ్ళకంటేకూడా వీళ్లే గొప్పవాళ్లు. వరదుడైన విఘ్నేశ్వరుని మీదకంటె యీ అధికారులమీదనే ఎక్కువ విశ్వాసం ఉండేది. పూర్వం సిద్ధగణాధిపతికి సమర్పించుకొనే కుడుములూ ముడుపులూ ఇప్పుడు యీ కోర్టు అధికారులకే నైవేద్యమిస్తున్నారు.

నీలరత్నంలాగానే సమయంకోసం చూసి చూసి ఓనాడు ఎవరికీ చెప్పకుండా కలకత్తా పారిపోయాను. మొదట మా ఊరినుంచి అక్కడే స్థిరపడిపోయిన నే నెరుగున్నవారింట్లో దిగాను. తరవాత ఎప్పుడో మా నాన్నకి తెలిసింది. వారే ఇంటివద్దనుంచి నా చదువు సంధ్యలకు కావలసిన డబ్బు పంపుతూ ఉండేవారు

నా చదువుకు తోడు నేను రాజకీయ పార్టీలో చేరాను. సంఘసేవక సమాజంలో చేరాను. దేశ స్వాతంత్ర్యంకోసం ప్రాణాన్ని సైతం త్యాగంచేయాలనే నిర్ణయానికివచ్చాను. కాని నే నీ కర్తవ్యాన్ని ఎంతవరకూ నిభాయించగలనా అని ఎన్నడూ ఆలోచించలేదు. కలకత్తాలో ఉండే యువకులు దేన్నిపడితే దాన్ని చటుక్కున హేళనచేసేవాళ్లు. వాళ్ళకు స్వాతిశయం మెండు. వాళ్ళలా గేలిచేస్తున్నకొద్దీ మా పల్లెటూరి వాళ్ళకు పట్టుదల రెట్టింపవుతూ ఉండేది. మా సంఘనాయకులు ఉపన్యాసా లిచ్చేవారు. కణకణలాడే ఎండల్లో ఇంటింటికీ వెళ్ళి అన్నోదకాలకు కూడా కరవాచిపోయి విరాళాలు పోగుచేసేవాళ్ళం. పురమందిరాల్లో సమావేశాలకు బల్లలూ కుర్చీలూ వేసేవాళ్ళం. రోడ్డుకిరువేపులా నిల్చుని కరపత్రాలు పంచిపెట్టేవాళ్ళం. మా నాయకులను గురించి ఎవరేనా పల్లెత్తుమాటంటే సహించేవాళ్ళం కాదు– తన్నులాటకు దిగేవాళ్ళం. మమ్మల్ని చూసి నాగరీకులైన బస్తీ కుర్రాళ్ళు 'పల్లెటూరి గబ్బిలాయి'లని నవ్వుకొనేవాళ్ళు.

ఇటలీ దేశంలో 'మ్యాజినీ' అనీ 'గారిబాల్డి' అనీ సుప్రసిద్ధులైన ఇద్దరు దేశభక్తులూ సంఘసేవకులూ ఉండేవాళ్ళు. నాపని అలాగైంది. కోర్టులో నాజరు ఉద్యోగం చేద్దామనే ఆశతో ఇల్లువిడిచి పారిపోయివచ్చి చివరికి గారిబాల్డీగా తయారైనాను. ఇది ఇలా ఉండగా మా ఊళ్లో సురబాల తండ్రీ మా నాన్నా కలిసి మాకు పెళ్ళిచెయ్యాలని నిశ్చయ తాంబూలాలు పుచ్చుకొన్నారు. నాకు పదిహేనేళ్ల వయస్సప్పుడు కలకత్తా వచ్చాను. సురబాల కప్పుడు ఎనిమిదేళ్ళు. మా నాన్న దృష్టిలో నా కప్పుడే పెళ్ళీడు మించిపోయింది. కాని– జీవితాంతం బ్రహ్మచారిగానే ఉండి నా ప్రాణాలను దేశసేవకే అర్పించాలని నేను దృఢనిశ్చయం చేసుకున్నాను. చదువు పూర్తయ్యేదాకా పెళ్ళి చేసుకోదలచుకోలేదని నాన్నకు చెప్పాను. తరవాత రెండు మూడు నెలలకే 'రామలోచన బాబు' అనే ప్లీడరుకిచ్చి సురబాలకు పెళ్లిచేశారని విన్నాను. నేనా సమయంలో పతనమైపోయిన భారతదేశాన్ని ఉద్ధరించటానికి విరాళాలు ప్రోగుచేసే హడావుడిలో ఉన్నాను. సురబాలకు పెళ్లయిపోయిందన్న వార్త నన్నప్పుడేమాత్రం చలింపచెయ్యలేదు.

సరిగ్గా మెట్రిక్యులేషన్ పాసై, ఇంటర్మీడియట్ పరీక్షలకు వెళ్లబోయే సమయానికి మా

(తరువాయి 18 వ పేజి)

# ఆ రాత్రి

(12 వ పేజీ తరువాయి)

నాన్న చనిపోయారు ఇద్దరు చెల్లెళ్ళ్నీ అమ్మనీ పోషించాల్సిన భారమంతా ఇప్పుడు నామీదనే పడింది. కాలేజీ వదిలిపెట్టి నౌకరీ కోసం వెతికి నాలుగు రోజులు వచ్చి చేరేదే నా కాళ్లీ ఊళ్లో బడిపంతులు ఉద్యోగాన్ని సాధించాయి.

నాకిది తగిన ఉద్యోగం. విద్యార్థులలో నైతిక ఉత్తేజాన్ని కలిగించి వాళ్ళందర్నీ భావి భారత పౌరులుగా తయారుచేసే అవకాశం లభించింది. నేను పని మొదలుపెట్టాను. భారతదేశపు ఉజ్జ్వల భవిష్యత్తుకంటే ముందుగా ముందుకు వచ్చిన పరీక్షలే ముఖ్యమనిపించాయి వ్యాకరణం, లెక్కలూ కాక నేను నిరంతరంగా ఒక్కమాట చెప్పినా హెడ్మాష్టరు నామీద మండి పడేవాడు. నా ఉత్సాహం ఎంతోకాలం నిలవలేదు. ఒకటి రెండు నెలల్లోనే అచ్చం బడి పంతులుగానే తయారై ఊరుకున్నాను.

నేనేమంత గొప్ప మేధావిని కాను గాని, ఇంట్లో ఉన్నంతసేపూ ఏవేవో గొప్పగా ఊహించుకొని ఎన్నెన్నో పథకాలు వేసుకొనేవాడిని. తీరా కార్యరంగంలోకి దిగేసరికి నా ఊహాలు ఎందుకూ కొరగానివై పోయేవి. బయటిలోకంలో అడుగుపెట్టే సరికి దైనందిన జీవితంలోని సుఖదుఃఖాలే ఎదురయ్యేవి. ఈదురో గోడుమని పొలం దున్నే ఎద్దు బ్రతుకైపోయింది నా బ్రతుకు. నాలాంటి క్షుద్రుడికి ఇంతలేసి ఆశయాలు ఆదర్శాలు ఉండకూడదనిపించింది.

పాఠశాలకు నిప్పూ గత్రా అంటుకొని తగులబడిపోకుండా చూసేందుకు ఎవరో ఒక మేష్టరు పాఠశాలలోనే కాపురముండాలి. నేను బ్రహ్మచారిగాడి నవడంతో యీ పని నామీద పడ్డేసు.

నగరానికి దూరంగా శివారులో ఓ పెద్ద చెరువుకట్ట ప్రక్కన ఉంది మా బడి. బడి చుట్టూ పోకచెట్లూ, మద్దిచెట్లూ, కొబ్బరిచెట్లూ ఉన్నై. భవనానికి ఎదురుగ్గా పెద్ద ముసలి వేపచెట్లు రెండు దగ్గరగా పెరిగి చల్లని నీడ నిస్తున్నై.

మీకు ఓ విషయం చెప్పటం మరిచాను. నిజానికి ఇదంత చెప్పతగ్గ విషయం కాదనుకునే ఊరుకున్నాను. రామమోహన్‌గారు కూడా మా బడికి దగ్గర్లోనే ఉంటున్నారు. వారు పబ్లిక్ ప్రాసిక్యూటరుగా పనిచేస్తున్నారు. నా చిన్ననాటి స్నేహితురాలు— ఆయన భార్య సురబాల కూడా ఆయనతోనే ఉంటోంది.

రామమోహనబాబుతో నాకు పరిచయం ఏర్పడింది. నేనూ, సురబాలా చిన్నప్పటి స్నేహితులమన్న సంగతి వారికి తెలుసో లేదో నాకు తెలీదు. తెలుపరిచే ముందునే యీ విషయం వారికి చెప్పటం అంత యోగ్యంగా తోచలేదు. ఆ రోజుల్లో— నాకూ సురబాలకూ నిత్య జీవితంలో ఏ విధంగానూ విడివడని ముడి పడిపోయిన స్నేహం ఉండేదన్న సంగతి నిజంగా నేను పూర్తిగా మరిచిపోయాను.

ఒకనాడు కులాసాగా కబుర్లు చెప్పుకొందుకి రామమోహనబాబు ఇంటికి వెళ్లాను. ఆ రోజున ఆయన హుక్కా పీలుస్తూ ప్రస్తుత భారతదేశపు దుస్థితిని గురించి మాట్లాడుతూ రెండు మూడు గంటలు కాలక్షేపం చేశారు. మేమలా మాట్లాడుకొంటున్న సమయంలో ప్రక్కగదిలోనుంచి— మృదువుగా— నెమ్మదిగా మధురంగా మ్రోగిన గాజుల గలగలలు— పట్టుచీర పకపకలూ— మెల్లగా నడిచిపోయిన అడుగులసడి— నా చెవిని పడినై. ఏవో రెండు కళ్లు— కిటికీ సందులోంచి నన్ను చూడాలని తహతహలాడుతున్నాయనిపించింది.

హఠాత్తుగా ఒక్కసారి ఏవేవో స్మృతులు నా మదిలో మెదిలినై. రెండుకళ్ళు— పెద్ద పెద్ద కళ్ళు— విశ్వాసమూ పసితనం నమ్రతతో నిండిపోయిన నల్లని కనుపాపలు— చిక్కని నల్లటి కనురెప్పలు— రెప్ప వెయ్యకుండా చూసే ప్రశాంతమైన చూపు— ఇవన్నీ నాకు అకస్మాత్తుగా గుర్తుకొచ్చాయి. వెంటనే ఏదో తెలియని శక్తి ఇనుప గుప్పెట పట్టి నా హృదయాన్ని పిండివేసింది. బాధాతిరేకంతో నా గుండెలు దడదడలాడినై.

ఇంటికి తిరిగొచ్చేశాను. అయినా బాధ మాత్రం నన్నొదిలిపోలేదు. చదువుతున్నా, వ్రాస్తున్నా, ఏ పని చేస్తున్నాసరే ఆ స్మృతే నన్ను వెంటాడింది. ఆ బాధను విదిలించుకొని కుదురుపడలేకపోయాను

ప్రొద్దు వాలేసరికి ఏదో రకంగా నన్ను నేను సంబాళించుకుని ఉండడని ఆలోచించసాగేను.

"ఏమిటి నీ బాధ?" నా అంతరాత్మ నన్ను అడిగింది. "నీ సురబాల ఇప్పుడు ఎక్కడుంది?" అని మళ్లీ అడిగింది మనసు. నేను ఆమె సుహృదయపూర్వకంగా నేస్తాలుగా ఉన్నాను. జీవితాంతం అలా నా కోసమే ఆమె ఎదురు చూస్తూండాలని నేనెన్నడూ ఆశించలేదే అని సమాధానపరచుకొన్నాను.

"ఆ రోజుల్లో ఆమెతో మాటమాత్రం అని ఉంటే నువ్వు సురబాలను తప్పక పొందగలిగి ఉండేవాడివి. ఇప్పుడు కనీసం ఆమెనొక సారి కన్నెత్తి చూడటానికైనా నీకు హక్కు లేదు. ఏం చేస్తావో చెయ్యి. చిననాటి సురబాల నిన్ను రమ్మను రమ్మనునే తిరిగి ఉండవచ్చు; ఆమె చిన్నారి చేతుల గాజుల గలగలలు విని ఉండవచ్చు; పట్టు కుచ్చులాంటి ఆమె జుత్తు నుంచి తేలివచ్చే సువాసనలని నువ్వు ఆఘ్రాణించి ఉండవచ్చు. అయితే ఏం— మీ ఇద్దరికీ మధ్య శాశ్వతంగా ఓ గోడ ఉన్నదన్న సంగతి తెలుసుకో—" ఇంకా ఏదో రహస్యంగా దాగి అన్నది.

ఉంటే ఉండిలే— నాకూ సురబాలకూ ఏమిటి సంబంధం అని అనుకున్నాను. నా హృదయం ఊరుకోలేదు. "ఆనాడు సురబాల నీకేమీ కాదు. కాని నువ్వు తెలుసుకుంటే ఆమె నీకేమీ కాకపోయి ఉండేదా?" అని కవ్వించింది.

నిజం. ఏమి కాకపోయి ఉండేది? ఈ లోకంలో ప్రియురాలిగా ప్రియసఖియై అతి సన్నిహితురాలై ఉండేది. నా జీవితంలోని సుఖదుఃఖాలన్నిటినీ పంచుకొనే భాగస్వామిని అయి ఉండేది. ఇప్పుడో — ముక్కూ మొహం తెలియని దానిలా ఎంతో దూరమైపోయింది. ఆమె వంక చూడటమే క్షమించరాని అపరాధమైపోయింది. ఆమెను పన్నెత్తి

పలకరిస్తే అపరాధం. ఆమెను గురించి ఆలోచించడమే పాపమైపోయింది. ఎక్కడ నుంచి ఊడిపడ్డాడో తెలియకుండా ఈ రామలోచనరాయ్ ఒకడు నా ప్రాణానికి దాపురించి ఏవో రెండు మంత్రాలు గొణిగి యీ మానవ కోటినుంచి ఒక్క గంతులో సురబాలను తన్నుకుపోయాడు.

ఈ సంఘానికి ఏవో కొత్త సిద్ధాంతాలను బోధించాలనిగాని, లేకపోతే మరామత్తు చేద్దామనిగాని నా ఉద్దేశంకాదు. ఈ సంసార బంధాలను త్రెంచివేయాలనీ కాదు. ఆక్షణంలో నా మనసులో ఎలాంటి ఆలోచనలు బయలుదేరేయో చెబుదామని. ఆయితే నా ఆలోచనలు అక్రమమైనవే కావచ్చు- కాని రామలోచనరాయ్ ఇంట్లో అతని భార్యగా పాలించబడుతున్న సురబాలను గురించిన ఆలోచనలు ఎంత ఒద్దనుకున్నా ముసురుకు వస్తూనే వున్నాయి. ఏమైనా సురబాలమీద అతనికంటే నాకే ఎక్కువ అధికార మున్నదనిపించేది. ఇలాంటి భావన తప్పనీ- పాపమనీ- నాకూ తెలుసు- కాని ఇలా అనుకోడం అసహజం కాదనుకుంటాను.

ఇలా అనుకోడం మొదలెట్టాక నా బుజ్జి ఇంకేపనీ చేయడం మానేసింది. మధ్యాహ్నం బళ్లో పిల్లల రణగుణధ్వనిగా అల్లరి చేస్తున్నప్పుడూ, విప్పారిన సూర్యకిరణాల్లో ప్రకృతి అరవిచ్చుతున్నప్పుడూ- కిటికీలోంచి అలసాలసంగా వీస్తున్న చిరుగాలి వేపపూల వాసనలతో ముంచెత్తు తున్నప్పుడూ-నే నేం కావాలనుకొంటున్నానో చెప్పలేను గాని- యీ మాట మాత్రం నిశ్చయంగా చెప్పగలను. భావి భారత పౌరులనుకొనే యీ పిల్లల దిక్కుమాలిన గ్రామర్ ఎక్సరసైజులూ, కాంపోజిషన్ పుస్తకాలూ మాత్రం ఇలా దిద్దుతూ ఈ జీవితమిలానే గడిపివేయడమంటే దుర్భర మనిపించింది

బడి విడిచిపెట్టాక బావురు మంటున్న ఇంట్లో ఒక్కణ్ణీ ఉండబుద్ధికాలేదు. ఎవరేనా కాలక్షేపానికి కబుర్లకని వస్తే తగని విసుగ్గా ఉండేది. సాయంత్రం, పోక చెట్లమీదుగా కొబ్బరిచెట్లమీదుగా ఉసురుసురంటూ వచ్చే గాలి- చెరువు కెరటాలతో నిట్టూర్చుతుంటే వింటూ కట్టమీద కూర్చునేవాణ్ణి. అప్పుడే సమాజమంతా తప్పుల తడకలాగానో, పొరపొట్ల సాలెగూడులాగానో అనిపించేది. కాలంలో సరైన పనిచేసే తెలివితేటలు లేక అదనుతప్పి చేతులు కాలేక అవకాశాలు జారవిడుచుకున్నామే అని నాలాగానే గాలి మేడలు కూలిపోయాయనీ గుండెలు పగిలేలా వాపోతారు.

నేను సురబాలను పెళ్ళాడి సుఖంగా హాయిగా ఉండవలసినవాడిని. కాని, ఇలా గారి బాల్డిగా తయారై పల్లెటూరి బడిలో బడిపంతులుగానే నా జీవితం అంతమవుతోంది. ఆ రామలోచనరాయని చూస్తే- అతని వివాహానికి పూర్వం సురబాల భర్తనని చెప్పుకోటానికి ఎలాంటి ప్రత్యేక అధికారమూ లేనివాడు- శతకోటి పెళ్ళికూతుళ్ళలో తానూ ఒకర్తె అయిన సురబాలను పెళ్లాడేసి వందలకొద్దీ వందలు సంపాయించుకొంటూ ప్రభుత్వ వకీలుగా పనిచేస్తూ హాయిగా ఉంటున్నాడు. ఒక్కపూట వంట చెడగొడితే సురబాలను అడ్డమైన మాటలూ అంటాడు. కాస్త ఉల్లాసంగా ఉంటే పెళ్లానికో పట్టుచీరో గాజుల జతో కొనిపెడతాడు. దుక్కలా ఉండి, ఇస్త్రీ గుడ్డలు వేసుకుని నిండుకుండలా తిరుగుతాడు. అతనికీ చీకుచింతలేమీ వుండవు, నాలాగా యీ చెరువుగట్టునపడి ఉసూరుమంటూ, నక్షత్రాల్లోకిచూస్తూ చెరువు కెరటాల నిట్టూర్పులూ వింటూ కూర్చునే అవసరంలేదు.

ఎక్కడో పరాయి ఊళ్లో, ఏదో పెద్దకేసు వాదించాల్సివచ్చి రామలోచనరాయ్ కొద్ది రోజులపాటు ఊరు విడిచి వెళ్ళిపోయాడు. నాలానే సురబాలకూడా లంకంత కొంపలో ఒంటరిగా ఉంది.

ఆ రోజు సోమవార మనుకుంటాను ప్రొద్దున్నంతా ఆకాశంనిండా దట్టంగా మబ్బేసింది. పదయ్యేసరికి మెల్లిమెల్లిగా తుపర పడసాగింది. ఆయన పుణ్యమా అని హెడ్మాష్టరు ఆ వేళ పెందరాళే బడిమూసి వెళ్ళిపోయారు. ఏదో ఘనకార్యం సాధించబోతున్నట్టు ఆకాశంలో కారుమబ్బులు యథేచ్ఛగా పరుగులెత్తుతున్నై. మధ్యాహ్నం దు మధ్యానానికల్లా కుండపోతగా గాలి వాన వచ్చేసింది. చీకటిపడుతున్న కొద్దీ హోరు గాలి హద్దుమీరి వాన నీరు వరదలు వారింది.

ఆ రాత్రి నిద్రపోవటం అవివేక మనిపించింది. భయంకరమైన యీ కాళరాత్రిలో ఆ ఇంట్లో సురబాల ఒంటరిగా ఉన్నదన్న సంగతి నాకు స్ఫురణకు వచ్చింది. సురబాల ఉన్న ఇంటికంటె మాబడిభవనం చాలాగట్టిగా ఉంటుంది. సురబాల నిక్కడకు పిలుద్దామా అని కొన్ని వందలసార్లు అనుకున్నాను- కాని ధైర్యం చాలలేదు.

ఒంటిగంట అయేసరికి ఉప్పెన వచ్చింది. సముద్రం గర్జించి కట్టలు తెంచుకు ఊరిమీద పడింది. నేను సురబాల ఇంటికి వెడదామని బయలుదేరాను దారిలో మా చెరువుకు పోసిన కరకట్ట చాలా ఎత్తుగా ఉంటుంది. కరకట్ట దాటుదామని ఎక్కబోయేసరికి ఒక పెద్ద అలవచ్చి మోకాలిబంటిగా ముంచేసింది. కట్ట ఎక్కేసరికి రెండో అల రానే వచ్చింది.

నేను కట్టమీదకు వచ్చేసరికి ఇంకో వ్యక్తి ఎవరో అవతల వేపునించి కట్టకెక్కిన ఛాయ తోచింది. ఎవరామె? నాలో ప్రత్యణువూ ఆమెను గుర్తించింది. నా హృదయం పరిపూర్ణ విశ్వాసంతో నిండిపోయింది. ఆమె కూడా నన్ను నిస్సందేహంగా గుర్తించి ఉంటుంది.

కరకట్టమీద మేము నిల్చున్న . ఆ మూడు గజాలూ తప్పించి మిగతా ప్రదేశమంతా జల మయమైపోయింది. నాలో వేదన మథన ఎక్కువైనై. ఆకాశంలో ఎక్కడా చుక్క వెలుగు కనిపించడంలేదు. నేలమీద దీపాలన్నీ ఆర్పేశారు. అంతా చీకటి – గాఢాంధకారం ఆ కటిక చీకటిలో మేమిద్దరం మాట్లాడు కొన్నందువల్ల ప్రమాదమేమీలేదు. కాని మేం మొక్కమాటేనా మాట్లాడుకోలేక పోయాం. కనీసం కుశల ప్రశ్నలైనా అడగ లేకపోయాము. నిర్వికారంగా అలాగే కటిక చీకట్లోకి చూస్తూ నిల్చుండిపోయాము. భయంకరమైన మృత్యుగర్జనలు మా పాదాలకి సుడివడి చుట్టబెట్టుకు పోయినై.

ఈ ప్రపంచానికి దూరమై ఇవాళ సురబా ఒంటరిగా నా ప్రక్కకు వచ్చి నిల్చుంది ఆమెప్రక్కన ఇవాళ నేనుకాక ఇంకెవ్వరూలేరు మా బాల్యానికి ఎంతో దూరమైపోయిన ఈ సురబాల ఏదో తెలియని పురాతనమైన ప్ర శం నుండి ఇంకో గ్రహం నుంచి వచ్చి- సజీ

మైన ఈ భూమిమీదకు వచ్చి నా ప్రక్కన నిలబడింది. ఎంతో కాలం తరవాత జీవులూ నీవలూ వెలిగే ఆ నేలనీడి- భీకరమైన ఏకాంతపు అంధకారంలో- మృత్యుఘోషలా గర్జించే ఇంత రాత్రివేళ నాసరసన నిల్చుందామని సురబాల ఒంటరిగా వచ్చింది. నా జీవన స్రవంతి లోలోన సుడిపోతుంగా తేలుతూ వస్తున్న యీ మొక్క ఒక్కసారిగా యీ మృత్యువెల్లువ- తల్చి నా కన్నులముందు నిలబెట్టింది. నా కోసమే నా ముందుకే వచ్చి ఆగింది ఆ పూవు ఇంకెవరికోసమూ కాదు- నా కోసమే. ఇంకొక పెద్ద అలవస్తే- వస్తే- నూ ఇద్దర్నీ నేలమట్టంగా తుడిచిపెడుతుంది. విడివిడిగా మేము కూర్చున్న ఈ గట్టుతో సహా మమ్మల్ని పెకలించివేసి మా ఇరువురినీ మృత్యువులో కలబోసి ఏకం చేస్తుంది.

అంత పెద్ద అల- అంత భయంకరమైన అల- నిజంగా రాకుండుగాక, సురబాల తన భర్త ఇంట్లో-ఆ ఆనంద మందిరంలో సుఖంగా చిరకాలం బ్రతకాలి. ఇంటి పనుల్లో- కాలికీ చేతికీ పిల్ల లడ్డువస్తుంటె విసుక్కుంటూ చుట్టపక్కాల సందడితో ఆమె హాయిగా ఉండాలి. ప్రకృతిచేసే విలయతాండవ కేళిలో ఈ రాత్రి, ఒకక్షణం- నా సరస నిల్చి- దివ్యానందాన్ని సెరమూర కల్పించి సురబాల- ఆ పాటి అదృష్టం చాలు నాకు.

ఆ రాత్రి తెల్లవారిపోయింది. ఉప్పెన వసింది. వరద తగ్గుతు ప్పట్టది. ఒక్క మాటైనా మాట్లాడకుండా సురబాల ఇంటికి సాగి వెళ్ళిపోయింది. ఊలుకూ పలుకూ లేకుండా తలవంచుకొని నేనూ వచ్చేశాను.

హుణ కోర్టులో నాకుద్యోగం దొరక్కపోయినా, కనీసం హెడ్‌గుమాస్తాగానైనా అవుదామనే ఆశతో వచ్చినవాణ్ణి- కనీసం గారిబాల్డీగానైనా కాలేకపోయాను. ముష్టి బతిలో చివరకిలా బడిపంతులుగా తయారై పోయాను. కాని- ఒక్క రాత్రి- అతిస్వల్ప వ్యవధిలో- నా బ్రతుకుని కాంతివంతం చేసింది.

ఆ ఒక్క రాత్రి- నా బ్రతుకు పరమకోన్న ఇన్ని రేబవళ్ళలోనూ- ఆ రాత్రి ఒక్కటే- మరపురాని మహత్తరమైన అనుభవం ఆనందం కలిగించింది.

—(౦)—

## అగ్గిపిడుగు

(11 వ పేజి తరువాయి)

మిన్నగ, వినోదాత్మకంగా నేత్రపర్వంగా వుండేట్లు తీవ్రకృషి జరుపుతున్నారు.

జి. కె. మూర్తి మాటలు వ్రాసారు. సి. నారాయణరెడ్డి చాల చక్కటి పాటలు రాజన్ నాగేంద్ర వీనులవిందైన బాణీలు కూర్చారు. ట్రిక్ ఫొటోగ్రఫిలో అద్వితీయుడైన రవికాంత్ నగాయిచ్. కెమెరా మేకప్ భద్రయ్య.

ఈ చిత్రంలో నాయిక కృష్ణకుమారి ఇంకా నాగయ్య, రాజనాల, ముక్కామల, సత్యనారాయణ, బాలకృష్ణ, జయంతి, రాజశ్రీ నటిస్తున్నారు ఇందులో రాజనాల,సత్యనారాయణ, దుష్టభూమికలు నిర్విహిస్తున్నారు ఈ రెండుపాత్రలలో భిన్నత్వంవుంది. ఈ పాత్రలకు వారిద్దరు తమకు తామేసాటి అన్నట్టుగా మెలుగుతుదిద్దారు.

## ఆమె

(10 వ పేజి తరువాయి)

లత యింతగా అల్లుకొని బలపడదని నా నమ్మకం.

ఆమె నాకేనాడూ దూరంకాదు- కాలేదు. ఒకవేళ అలా అయితే నేను జీవించలేను భావి అంతా భారం అవుతుంది, సుఖందూరం అవుతుంది. ఆమెకోసం మునుల్లోనో బైరాగుల్లోనో కలసి సన్యసించి ఘోరతపస్సు చెయ్యలేను. అంతటి భక్తి శక్తి నాలో వుండి అవి రక్తి కడతాయని కూడా భావించలేను. అలాగని నేను బాధపడకుండా నిశ్చలంగా, నిర్వికారంగా- వుండలేను. నాలో బాధ మిగుల్చుకొంటాను. బాధపడతాను. ఎడారి గొంతు తడారి బాధపడే బాటసారిలా, అతని స్థితిలా, విలవిల్లాడిపోతాను. గుండె చిల్లులుపడితే ఆ నెత్తురు కక్కుస్తాను.

ఎడారిలో నిష్కారణంగా ఒక చుక్క- మంచినీళ్ళిచ్చే దిక్కులేక బాటసారి ప్రాణం గిజగిజ కొట్టుకుంటూ అనంత విశ్వవాయువుల్లో లీనమైపోయింది.

కాని, ఆ ముహూర్తం నా ముందు సాక్షాత్కరించిందిఅమృతకాశంలో- నా జీవనం కుయిన సుఖం ఆమె రాకతో ఆమె చూపులో చెల్లాచెదురైంది- నాలో వెయ్యి విద్యుత్ ప్రవాహాలను ఆమె రేకెత్తించింది. నా కౌగిలిలో యిమిడిపోయింది.

ఆమె నా జీవన జ్యోతి !

ఆమె నా భావనకు జీవనం !